సంపుటి :02 సంచిక :195 పేజీలు :06 వెల ₹5

# అక్షర దర్బార్

www.aksharadarbar.com

Voice of the people

శనివారం 26 , సెప్టెంబర్ 2025



## రూ.3.63 కోట్ల గంజాయి దహనం

**అక్షరదర్బార్, హనుమకొండ:** హైదరాబాద్‌లోని తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ డైరెక్టర్ ఆదేశాల మేరకు డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 18 కేసుల్లో పోలీసులు స్వాధీనం చేసుకున్న సుమారు రూ.3.63 కోట్ల విలువ గల 726 కిలోల గంజాయిని శుక్రవారం హనుమకొండ జిల్లా అమ్మవారిపేటలోని కాకతీయ మెడిక్లీన్ సర్వీసెస్ వద్ద దగ్ధం (ఇన్సినరేషన్ పద్ధతి) చేశారు. ఈ కార్యక్రమంలో డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఛైర్మన్, ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ సంక్వార్, అదనపు డీసీపీ (అడ్మిన్) ఎన్ రవి, సీసీఆర్‌బీ ఏసీపీ పి డేవిడ్ రాజు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

05

## ‘లోకల్’ ఎన్నికల్లో

# 69 శాతం రిజర్వేషన్లు



**బీసీలకు 42% కోటా అమలుకు ప్రభుత్వం సిద్ధం**

- ఇవాళో రేపో జీవో విడుదల చేసే అవకాశం
- మూడు నాలుగు రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్
- ముందుగా ప్రాదేశిక ఎన్నికలకు మొగ్గు
- 2011 జనాభా లెక్కల ఆధారంగా ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు
- 2024 సామాజిక, కులగణన ఆధారంగా బీసీ కోటా
- ఆశావహుల్లో మొదలైన ఉత్సాహం

02

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలపై నెలకొన్న ఉత్కంఠతకు తెరదించుతూ రాష్ట్రప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో మొత్తం 69 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని తెలిపింది. 69శాతం కోటాలో బీసీలకు అత్యధికంగా 42 శాతం, ఎస్సీ, ఎస్టీలకు 27 శాతం రిజర్వేషన్లను కేటాయిస్తామని స్పష్టం చేసింది. ఎన్నికల నిర్వహణకు ప్రధాన అడ్డంకిగా మారిన బీసీల రిజర్వేషన్ల పెంపు అంశంపై ప్రభుత్వం పూర్తి పట్టుదలతో ఉన్న సంగతి తెలిసిందే. హైకోర్టు ఆదేశాల మేరకు సెప్టెంబర్ నెలాఖరులోగా ఎన్నికలు నిర్వహించాల్సిన గడువు దగ్గర పడుతుండటంతో ఈ మేరకు ప్రభుత్వం ఎన్నికల నిర్వహణకు పావులు కదుపుతున్నది. ఈ మేరకు జీవో జారీ చేయడంతోపాటు, ఎన్నికల షెడ్యూల్‌నూ విడుదల చేసేందుకు రంగం సిద్ధం చేస్తున్నది.

– అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి

## పేగు బంధం తెంచుకున్న తల్లి

- కన్న కొడుకులనే కడతేర్చిన మాతృమూర్తి!
- భర్తపై అనుమానం, ఆత్మహత్యకు ముందు పసిబిడ్డల హత్య
- మొదట చిన్నారిని సంపులో.. తాజాగా పెద్ద కొడుకు ఉరి వేసి దారుణం
- వివరాలు వెల్లడించిన సీఐ నర్సయ్య

05





## జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తా ..

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

02



## అంధకారంలో బతుకమ్మ..!

### కాటారం మండలంలో వెలగని వీధి దీపాలు

- చీకట్లోనే బతుకమ్మ ఆడుతున్న వైనం
- నిధుల్లేవంటున్న కార్యదర్శులు
- వీధి దీపాలు ఏర్పాటు చేయాలని మహిళల వేడుకోలు

తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవం, పూల పండుగ బతుకమ్మ కాటారం మండలంలో అంధకారంలో మగ్గిపోతోంది. వీధి దీపాలు వెలగక, చీకటిలోనే బతుకమ్మ ఆడుకోవాల్సిన దుస్థితి నెలకొంది. నిధులు లేవంటూ గ్రామ పంచాయతీ కార్యదర్శులు చేతులెత్తేయగా, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు సొంత ఇలాకాలోనే ఈ దుస్థితి ఉండటంపై మహిళలు, ప్రతిపక్ష పార్టీలు మండిపడుతున్నాయి. కనీసం బతుకమ్మ పండుగకైనా లైట్లు ఏర్పాటు చేసి తమ గౌరవాన్ని కాపాడాలని ఆడపడుచులు వేడుకుంటున్నారు.

– అక్షర దర్బార్, కాటారం

05

# జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తా..

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

అక్షర దర్బార్,భూపాలపల్లి : జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈనెల 24న జిల్లా కేంద్రంలోని ఇల్లంద క్లబ్ హౌస్ లో జరిగిన తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (TWJF)జిల్లా మూడవ మహాసభలలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవపున్నయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు, కార్యదర్శుల ఆధ్వర్యంలో నూతన కమిటీని ప్రకటించారు.కాగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(TWJF) జిల్లా నూతన కమిటీ నాయకులు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావును మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... జర్నలిస్టులు ప్రజలకు, ప్రభుత్వానికి వారదిగా ఉంటూ పనిచేయాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని సూచించారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (TWJF) భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు ఎర్రం సతీష్ కుమార్, జిల్లా కార్యదర్శి గుజ్జ సారేశ్వర్ రావు, కోశాధికారి మండల రాంబాబు, జాయింట్ సెక్రటరీలు సుంకరి శ్రీధర్, తూటీచర్ల దుర్గయ్య, జాతీయ కౌన్సిల్ సభ్యులు కొలుగూరి సంజీవ రావు, తెలంగాణ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్ అసోసి యేషన్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ప్రవీణ్ కుమార్, జిల్లా కార్యదర్శి బండి కమలాకర్, జిల్లా నాయకులు పుల్ల సృజన్ తదితరులు ఉన్నారు.





# 69% 'లోకల్' ఎన్నికల్లో రిజర్వేషన్లు

- బీసీలకు 42% కోటా అమలుకు ప్రభుత్వం సిద్ధం
- ఇవాళో రేపో జీవో విడుదల చేసే అవకాశం
- మూడు నాలుగు రోజుల్లో ఎన్నికల నోటిఫికేషన్
- ముందుగా ప్రాదేశిక ఎన్నికలకు మొగ్గు
- 2011 జనాభా లెక్కల ఆధారంగా ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు
- 2024 సామాజిక, కులగణన ఆధారంగా బీసీ కోటా
- ఆశావహుల్లో మొదలైన ఉత్సాహం

అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి: తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలపై నెలకొన్న ఉత్కంఠతకు తెరదించుతూ రాష్ట్రప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో మొత్తం 69 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తామని తెలిపింది. 69శాతం కోటాలో బీసీలకు అత్యధికంగా 42 శాతం, ఎస్సీ, ఎస్టీలకు 27 శాతం రిజర్వేషన్లను కేటాయిస్తామని స్పష్టం చేసింది. ఎన్నికల నిర్వహణకు ప్రధాన అడ్డంకిగా మారిన బీసీల రిజర్వేషన్ల పెంపు అంశంపై ప్రభుత్వం పూర్తి పట్టుదలతో ఉన్న సంగతి తెలిసిందే. హైకోర్టు ఆదేశాల మేరకు సెప్టెంబర్ నెలాఖరులోగా ఎన్నికలు నిర్వహించాల్సిన గడువు దగ్గర పడుతుండటంతో ఈ మేరకు ప్రభుత్వం ఎన్నికల నిర్వహణకు పావులు కదుపుతున్నది. ఈ మేరకు జీవో జారీ చేయడంతోపాటు, ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసేందుకు రంగం



సిద్ధం చేస్తున్నది.

**- ఎన్నికల సంఘం ఏర్పాట్లు..**

రాష్ట్రంలో ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు పూర్తి చేశాయి. రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) ఇప్పటికే తాము ఎన్నికలు నిర్వహించడానికి సిద్ధంగా ఉన్నామని, దీనికి అవసరమైన ఎలక్షన్ ప్లాన్‌ను ప్రభుత్వానికి అందించాలని కోరింది. నెల రోజుల వ్యవధిలో ఎన్నికలు ముగించేలా ఏర్పాట్లు చేసి, ఇప్పటికే ఓటర్ల జాబితాను కూడా ప్రచురించి నట్లు ఎస్ఈసీ ప్రకటించింది. మరోవైపు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్లు గ్రామ పంచాయతీలు, మండలాల పరిధిలోని వార్డులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీల రిజర్వేషన్ల ఖరారు ప్రక్రియను సీక్రెట్గా పూర్తి చేశారు. 2011 జనాభా లెక్కల ఆధారంగా ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు, 2024లో నిర్వహించిన సామాజిక, కులగణన సర్వే ఆధారంగా బీసీ రిజర్వేషన్లను నిర్ణయించి, ఆ నివేదికలను ప్రభుత్వానికి అప్పగించారు.

**- మేనిఫెస్టో హామీ అమలు..**

బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేయాల్సి ఉంది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు బీసీలకు విద్య, ఉపాధి, రాజకీయ రంగాల్లో ఈ 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రభుత్వం సుముఖత వ్యక్తం చేస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమిళనాడు తరహా రిజర్వేషన్ల విధానం రాష్ట్రానికి ఆదర్శమని పేర్కొన్న సంగతి తెలిసిందే. జీవో విడుదల కాగానే, దాని ఆధారంగా పంచాయతీరాజ్ శాఖ రిజర్వేషన్ల తుది జాబితాను విడుదల చేయనుంది. రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తయితే స్థానిక సంస్థల ఎన్నికలపై పూర్తి స్పష్టత వస్తుందని అధికారులు భావిస్తున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ రెండు మూడు రోజుల్లో వెలువడే అవకాశం కనిపిస్తున్నది. హైకోర్టు ఆదేశాల గడువును దృష్టిలో ఉంచుకుని, నెలాఖరులోగా నోటిఫికేషన్ జారీ చేయడం ద్వారా న్యాయస్థానం ఆదేశాలను పాటించినట్లు అవుతుందని ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ముందుగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు సంబంధించిన జీవో జారీ అయిన వెంటనే, రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికల తేదీలను ప్రకటించనున్నది. అనంతరం ఎస్ఈసీ షెడ్యూల్ జారీ చేసే అవకాశం ఉంది. ఈ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం ద్వారా అధికార పార్టీకి రాజకీయ లబ్ధి చేకూరుతుందని భావిస్తున్న నేపథ్యంలో, మెజారిటీ స్థానాలను గెలుచుకునే వ్యూహంతో ముందుకు సాగుతున్నారు.

**- ముందుగా ప్రాదేశిక ఎన్నికలు..**

**అధికార వర్గాల సమాచారం ప్రకారం, ఈ నెలాఖరులోగా నోటిఫికేషన్ వెలువడితే, మూడు వారాల వ్యవధిలో రెండు విడతల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు పూర్తిచేయాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఆ తర్వాత కొన్ని రోజుల వ్యవధిలో గ్రామ పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసి, మరో మూడు వారాల వ్యవధిలో ఆ ప్రక్రియను ముగించాలని ప్రణాళికలు జరుగుతున్నాయి. ఒకవేళ అనివార్య కారణాల వల్ల నెలాఖరులోగా నోటిఫికేషన్ సాధ్యం కాని పక్షంలో, ఇంతవరకు జరిపిన కసరత్తు వివరాలను హైకోర్టుకు తెలియజేసి, మరింత సమయం కోరే అవకాశం ఉంది. మొత్తానికి 69 శాతం రిజర్వేషన్ల ప్రకటనతో రాష్ట్రంలో స్థానిక ఎన్నికల సందడి మొదలైనట్లేనని చెప్పవచ్చు.**

# గంజాయితో యువకుడు పట్టివేత

అక్షర దర్బార్, టేకుమట్ల: మండలంలోని రామకృష్ణాపూర్ (T) గ్రామ శివారులో గంజాయి తరలిస్తున్న యువకుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. గురువారం ఉదయం 11:30 గంటల ప్రాంతంలో ఎస్ఐ దాసరి సుధాకర్ తన సిబ్బందితో గూఢచారి సమాచారం మేరకు రామకృష్ణాపూర్ (T) గ్రామ శివారులో ముట్టడి ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో చిట్యాల వైపు నుంచి వస్తున్న ఒక యువకుడు పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేశాడు. పోలీసులు వెంటాడి పట్టుకొని విచారించగా, డిగ్రీ ఫైనల్ ఇయర్ విద్యార్థి, రామకృష్ణాపూర్ (T) గ్రామానికి చెందినవాడిగా గుర్తించారు. విచారణలో అతను హన్మకొండలో డిగ్రీ చదువుతున్నప్పటి నుంచి స్నేహితుల ప్రభావంతో గంజాయి అలవాటు చేసుకున్నాడని, అనంతరం గంజాయి తాగే వారికి అమ్ముతూ డబ్బు సంపాదించడమే లక్ష్యంగా వ్యవహరిస్తున్నానని అంగీకరించాడు. హైదరాబాద్‌లోని దూలపేట ప్రాంతంలో తక్కువ ధరకు గంజాయి సులభంగా లభిస్తుందని, అక్కడ కొనుగోలు చేసి స్వగ్రామంలో యువతకు సరఫరా చేస్తున్నానని తెలిపాడు. అతని వద్ద నుండి 1.15 కేజీల గంజాయి, ఒక మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్న పోలీసులు, కేసు నమోదు చేసి నిందితుడిని శుక్రవారం రిమాండ్‌కు తరలించారు.

# నిందితురాలికి 13 రోజుల రిమాండ్

అక్షర దర్బార్ శాయంపేట : కోర్టు వాయిదాలకు సరిగా హాజరు కానందున పరకాల జ్యూడిషల్ మేజిస్ట్రేట్ నర్సంపేట సబ్ జైలుకు 13 రోజులు రిమాండ్ పంపినట్లు శాయంపేట ఎస్ఐ జె. పరమేశ్వర్ తెలిపారు.ఎస్ఐ కథనం ప్రకారం 2020 లో కాట్రపల్లి గ్రామంలో భర్తను హత్య చేసిన కేసులో భార్య రేణుకుంట్ల రజిత కోర్టు వాయిదాలకు సరిగా హాజరుకానందున నాన్ బెయిల్ వారంట్ కాగా శాయంపేట ఎస్ఐ జె. పరమేశ్వర్ నాన్ బెయిల్ వారెంట్ ఎక్సెక్యూషన్ చేసి పరకాల కోర్ట్ లో ప్రవేశ పెట్టినారు.పరకాల జ్యూడిషల్ మేజిస్ట్రేట్ సాయి శరత్ నర్సంపేట సబ్ జైలుకు 13 రోజులు రిమాండ్ పంపినారు.కాగా 2017 లో పెద్దకోడేపాక గ్రామానికి చెందిన మంద చిన్నయ్య పై గుడుంబా కేసు కాగా కోర్ట్ కు సరిగా హాజరు కాలేదని నాన్ బెయిల్ వారెంట్ ఇవ్వగ అతన్ని పరకాల జ్యూడిషల్ మేజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా మేజిస్ట్రేట్ వారెంట్ రి కాల్ చేసినారని తెలిపినారు.

# శాయంపేటలో సిబ్బందికి శిక్షణ



అక్షర దర్బార్, శాయంపేట : శాయంపేట మండల కేంద్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ నిమిత్తం తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు శిక్షణ కార్యక్రమాన్ని ఎంపీడీవో ఫణిచంద్ర ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో డీఎల్పీఓ రవిబాబు, ఎంఈఓ భిక్షపతి, ఎంపీఓ రంజిత్ కుమార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మకు పోలీసుల నివాళి

అక్షర దర్బార్, భూపాలపల్లి క్రైమ్: తెలంగాణ సాయుధ పోరాటంలో ఉవ్వెత్తున ఎగిసే ఉద్యమానికి ఊపిరి పోసి తన ప్రాణాలను త్యాగం చేసి ఉద్యమ స్ఫూర్తి నింపిన వీర వనిత చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకుని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఐలమ్మ చిత్ర పటానికి అదనపు ఎస్పీ ఎ.నరేష్ కుమార్,పూలమాల వేసి నివాళులర్పించారు. సామాజిక న్యాయం కోసం, పేదల హక్కుల కోసం పోరాడిన ఆమె నిజమైన వీరవనిత. ఆమె ధైర్యసాహసాలు, పోరాట స్ఫూర్తి ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం. తెలంగాణ ఆత్మగౌరవం కోసం ఐలమ్మ చేసిన త్యాగాలు ఈ తరం వారికి ఆదర్శం" అని వారి ఆశయాలను కొనసాగించడం మనందరి బాధ్యత అన్నారు. కార్యక్రమంలో ఏవో ఫర్హాన, ఆర్.ఐ లు రత్నం, శ్రీకాంత్, ఆర్ఎస్ఐ లు పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



# ఇసుక అక్రమ రవాణాపై అధికారుల సమీక్ష

అక్షర దర్బార్, మొగుళ్లపల్లి : ఇందిరమ్మ ఇళ్లకు మంజూరైన ఇసుకను కేవలం కూపన్ విధానంలోనే సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారని ఎంపీడీవో జి. సురేందర్ తెలిపారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బందితో జరిగిన సమీక్ష సమావేశంలో మాట్లాడుతూ, రిజిస్టర్ చేసిన ట్రాక్టర్ల ద్వారా ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల మధ్య మాత్రమే ఇసుక రవాణా జరగాలని, అక్రమ రవాణా అరికట్టేందుకు టాస్క్ ఫోర్స్ ఏర్పాటుచేసినట్లు



తెలిపారు.ఈ సమావేశంలో తహసీల్దార్, ఎస్ఐ అశోక్, ఎంపిఓ రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రత్యేక పూజలు

అక్షర దర్బార్ శాయంపేట : శాయంపేట మండల కేంద్రంలోని అతి పురాతనమైన ఆరు శతాబ్దాల చరిత్ర కలిగిన శ్రీ మత్స్యగిరి స్వామి దేవాలయంలో దేవి శరన్న వరాత్రి ఉత్సవాల సందర్భంగా ఐదో రోజు శుక్రవారం దేవాలయంలో ఆలయ ప్రధానార్చకులు అరుట్ల కృష్ణమాచార్యులు శ్రీ మహాలక్ష్మి దేవి పంచలోహ విగ్రహానికి 108 కళాశాలతో అభిషేకము వైభవంగా, కన్నుల పండుగగా నిర్వహించారు.పాలు పెరుగు తేనె పంచదార పంచామృతాలతో మరియు పసుపు కుంకుమలతో అభిషేకం నిర్వహించి లక్ష్మి అష్టోత్తరాలతో ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ సామల



బిక్షపతి గ్రామ పెద్ద జిన్నా ప్రతాప్ సేనా రెడ్డి గట్ల భగవాన్ రెడ్డి కర్రు రాజేష్ రెడ్డి బాసని సుబ్రహ్మణ్యం నాగభూషణం మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థిగా సునీత

## - ప్రకటించిన పార్టీ అధిష్ఠానం

అక్షరదర్బార్, హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నికకు అభ్యర్థిగా దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ సతీమణి సునీతను ఎంపిక చేసినట్లు భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ప్రకటించింది. ఈ సందర్భంగా మాగంటి సునీత మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ అభ్యర్థిగా భారత రాష్ట్ర సమితి ప్రకటించిన అనంతరం మాగంటి సునీత మీడియాతో మాట్లాడారు. తనపై విశ్వాసంతో ఉపఎన్నికకు అభ్యర్థిగా పార్టీ అవకాశం కల్పించిందన్నారు. కేసీఆర్, కేటీఆర్‌కు ఆమె ధన్యవాదాలు తెలిపారు. తనకు ప్రజల మద్దతు, ఆశీర్వాదం ఉండాలని కోరుకుంటున్నానని ఆమె పేర్కొన్నారు. అనారోగ్య కారణాలతో ఈ ఏడాది జూన్ 8న గోపీనాథ్ కన్నుమూశారు. ఆయన మృతితో జూబ్లీహిల్స్‌లో ఉప ఎన్నిక అనివార్యమైంది. త్వరలో ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను విడుదల చేయనున్నది.






# యువాంజలిని సన్మానించిన గురజాల శ్రీరామ్ రెడ్డి

అక్షర దర్బార్, పరకాల: హనుమకొండ జిల్లా దామెర గ్రామానికి చెందిన దౌడు మనమ్మ కొమరయ్య దంపతుల కుమార్తె యువాంజలి వనపర్తి ఎంబీబీఎస్ కళాశాలలో వైద్య విద్యలో సీటు సంపాదించిన సందర్భంగా దామెర మాజీ సర్పంచ్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గురజాల శ్రీరామ్ రెడ్డి యువాంజలిని సత్కరించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు వేల్పుల రాజ్ కుమార్, పసరుగొండ గ్రామ మాజీ సర్పంచ్ మంద రమేష్, వీసం రమణారెడ్డి, గంకిడి బుచ్చిరెడ్డి, వేల్పుల సుధాకర్, సింగవేన రవీందర్ యాదవ్, సండేసారి సంతోష్, ఎక్కాలదేవి రమేష్ ,బత్తుల సుమంత్ , మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# చిన్నారికి మాజీ ఎమ్మెల్యే పెద్ది ఆశీర్వాదాలు

అక్షర దర్బార్, నల్లబెల్లి : నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన కీసరి రాజు–జ్యోతి దంపతుల కుమార్తె మోక్ష శ్రీ శారీ ఫంక్షన్ కు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ చెట్టుపెల్లి మురళి, గ్రామ పార్టీ అధ్యక్షుడు క్యాతం శ్రీనివాస్, మండల యువ నాయకుడు గుమ్మడి వేణు, పరికి రత్నం, ఇతర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి

## ■ ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసిన ఎంపీ, మేయర్, ఎమ్మెల్యే, కలెక్టర్, జీడబ్ల్యూఎంసి కమిషనర్

అక్షరదర్బార్, హనుమకొండ: వీరనారి చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా హనుమకొండ న్యూ శాయంపేట జంక్షన్ వద్ద ఉన్న వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, హనుమకొండ, వరంగల్ జిల్లాల అదనపు కలెక్టర్లు వెంకట్ రెడ్డి, సంధ్యారాణి, ఇతర అధికారులు, కుల సంఘాల నాయకులు చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా మాచిదేవ ట్రస్ట్ భవనంలో వీరనారి చాకలి ఐలమ్మ చిత్రపటానికి ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కలెక్టర్ స్నేహ శబరీష్, తదితరులు పూలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ, వరంగల్ ఆర్డీవోలు రాథోడ్ రమేష్, సత్యపాల్ రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ అధికారులు, కుల సంఘం నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.




# మాదన్నపేట చెరువులో మహిళ మృతదేహం

## అనుమానాస్పద మృతిగా పోలీసుల కేసు నమోదు



అక్షర దర్బార్, నర్సంపేట: నర్సంపేట పట్టణ శివారులోని మాదన్నపేట చెరువులో ఓ మహిళ శవం లభ్యమైంది. స్థానికుల సమాచారంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు దర్యాప్తు చేయగా చెరువులో లభ్యమైన మృతదేహం నర్సంపేట మండలంలోని బాంజీపేట శివారు నర్సినాయక్ తండాకు చెందిన మహిళగా గుర్తించినట్లు తెలిపారు. మహిళ గురువారం ఇంట్లో నుండి వెళ్ళినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా మాదన్నపేట చెరువు కట్టపై ఉన్న శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయంలోని గంటను గుర్తు తెలియని దుండగులు దొంగలించినట్లు ఆలయ కమిటీ సభ్యులు శుక్రవారం ఉదయం సోషల్ మీడియా గ్రూపుల్లో పెట్టారు. ఉదయాన్నే ఆలయానికి వెళ్లిన పూజారి గంట మాయమైన విషయాన్ని గమనించి ఆలయ కమిటీ సభ్యులకు తెలియజేశారు. ఎవరికైనా సమాచారం తెలిస్తే ఆలయ కమిటీకి తెలియజేయాలని కోరుతూ పోస్టులు పెట్టారు. ఐతే ఇదే ఆలయం పక్కన గల చెరువులో ఘటన చోటు చేసుకుంది. సదరు మహిళ ఆత్మహత్య చేసుకుందా లేక ప్రమాదవశాత్తు చెరువులో పడిందా అనేది తెలియాల్సి ఉంది. మహిళ మృతి పట్ల స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు పోలీసుల విచారణ అనంతరం బయటికి రానున్నాయి.

# బాల్ బ్యాట్మెంట్ రాష్ట్ర జట్టు కెప్టెన్ గా నౌగరి చిరంజీవి



అక్షర దర్బార్, సంగెం : 71 వ జాతీయస్థాయి బాల్ బ్యాట్మెంటన్ తెలంగాణ రాష్ట్ర స్థాయి జరుగుతున్న ఈ పోటీల్లో రాష్ట్ర జట్టు కెప్టెన్ గా నౌగరి చిరంజీవి నియమితులయ్యారు. ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ.. ఈనెల 25 నుండి 29 వరకు తమిళనాడు లో జరుగుతున్న బాల్ బ్యాట్మెంటన్ పోటీలో రాష్ట్ర కెప్టెన్ గా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికకు సహకరించిన చీఫ్ అడ్వైజర్ శ్రీనివాసరావు, రాష్ట్ర అధ్యక్షుడు బండారి స్వామి, కార్యదర్శులు వివి రమణ, రవీందర్ బాల్ బ్యాట్మెంటన్ అసోసియేషన్ సెలక్షన్ కమిటీ మెంబర్స్ కి కృతజ్ఞతలు తెలిపారు. గతంలో జాతీయస్థాయి సీనియర్ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించినట్లు చిరంజీవి తెలిపారు.

# పోలింగ్ సిబ్బందికి శిక్షణ

అక్షర దర్బార్, పరకాల: రానున్న గ్రామ పంచాయతీ యంపీటీసీ రెండవ సాధారణ ఎన్నికల నిర్వహణకు సంబంధించి నియమించిన స్టేజ్ 1 ఆర్ ఓ లు, ఏ ఆర్ ఓలు. స్టేజ్ 2 ఆర్ ఓ లకు, పిఓ లకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు . ఈ



సమావేశంలో టిఓటిలు రాజారాం , శివకుమార్, మహేందర్ లు ఎన్నికల నిర్వహణ గురించి ప్రతి విషయాన్ని క్లుప్తంగా వివరించారు.



# ఓటు చోరీపై యూత్ కాంగ్రెస్ అవగాహన

అక్షర దర్బార్, పరకాల: లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆహ్వానం మేరకు, రాష్ట్ర అధ్యక్షుడు జక్కిడి శివ చరణ్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు దిలీప్ రాజ్ ఆదేశాలతో పరకాల మున్సిపల్ పరిధిలోని 56వ బూత్‌లో ఓటర్ల జాబితాను పరిశీలించిన యూత్ కాంగ్రెస్ నేతలు, బీజేపీ–ఈసీ కుమ్మకుతో జరుగుతున్న ఓటు చోరీపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ అర్బన్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ బొచ్చు జెమిని కోమల, జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్యామ్ పాల్గొన్నారు. పార్టీ నాయకులు అనంతరావు, రమేష్, సంపత్, దశకోటి, కవిత, కిషోర్, విజయ తదితరులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికుడికి ఆర్థిక సహాయం..

అక్షర దర్బార్, పరకాల: చేనేత కార్మికుడు ముదిగొండ రఘు ఇటీవల అకాలమరణం చెందారు. నివాసం లేక, ఆర్థికంగా ఎంతో కష్టాల్లో ఉన్న ఈ కుటుంబాన్ని పరామర్శించేందుకు పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షులు బాసని దయాకర్, దుంపేటి నాగరాజు ఒక్కొక్కరు రూ.3వేలు, పోపా సభ్యులు చల్లా లక్ష్మణ్ రూ.2వేలు, పద్మశాలి సంఘం నాయకుడు వేముల ఆంజనేయులు రూ.వెయ్యి ఆర్థిక సహాయం అందించగా, మొత్తం రూ.9వేల నగదు కుటుంబ సభ్యులకు అందజేశారు. అలాగే పలువురు కుల ప్రముఖులు ఫోన్ పే ద్వారా కూడా ఆర్థిక సహాయం అందించినట్లు తెలిపారు.






# 'స్థానిక' ఎన్నికలపై అవగాహన కలిగి ఉండాలి

## : కలెక్టర్ రాహుల్ శర్మ

అక్షర దర్బార్, భూపాలపల్లి : స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియపై పీఓలు, ఏపీవోలు పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు. శుక్రవారం ఐడీఓసీ కార్యాలయంలో జరిగిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలు ఎప్పుడైనా జరిగే అవకాశం ఉన్నందున సర్వం సిద్ధంగా ఉంచాలని అన్నారు. పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లు, బ్యాలెట్ పేపర్ విధానం, పోలింగ్ నిర్వహణ అంశాలను మాస్టర్ ట్రైనర్లు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిపిఆర్ఓ శ్రీనివాస్, సిపిఓ బాబురావు, ఎంపీడీవో నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో వేడుకగా బతుకమ్మ ఉత్సవాలు

అక్షర దర్బార్, పరకాల: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ కి సంపత్ కుమార్ మాట్లాడుతూ రంగురంగుల పువ్వులతో బతుకమ్మలు పేర్చి పూలనే దేవతగా పూజించే ఏకైక పండుగ బతుకమ్మ అని సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ పండుగలు మనిషి మనిషికి మధ్య ఆత్మీయతను పెంచుతాయి. మన సంస్కృతి సాంప్రదాయాలను రాబోయే తరాలకు అందించడానికి కళాశాలలో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించి వాటి ఔన్నత్యాన్ని విశిష్టతను తెలుపుతూ వాటి ఉనికిని కాపాడుకోవాల్సిన బాధ్యత మన అందరి పైన ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎండి సర్దార్ ,సీనియర్ అధ్యాపకులు మహిపాల్ రెడ్డి , అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.




# చాకలి ఐలమ్మ జీవితం స్ఫూర్తిదాయకం







- ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఘనంగా ఐలమ్మ 130వ జయంతి వేడుకలు
- నివాళులర్పించిన ఎమ్మెల్యేలు గండ్ర, దొంతి, మాజీ ఎమ్మెల్యే గండ్ర

అక్షర దర్బార్, భూపాలపల్లి : చాకలి ఐలమ్మ పోరాటం యువతకు స్ఫూర్తిదాయకమని, ఆమె ఆశయాలను ఆచరణలో పెట్టాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శుక్రవారం వీరనారి చాకలి ఐలమ్మ 130వ జయంతిని పురస్కరించుకొని భూపాలపల్లి ఐడీఓసీ కార్యాలయంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, కలెక్టర్ రాహుల్ శర్మ ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వేడుకలో జిల్లా అధికారులు, కుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

### ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం

### మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

భూపాలపల్లి జిల్లా కేంద్రంలో చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ... "తెలంగాణ సాయుధ పోరాటంలో వీరోచితంగా పోరాడి, నాటి భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా ధైర్యంగా నిలబడ్డ చాకలి ఐలమ్మ గారి పోరాటం అందరికీ స్ఫూర్తిదాయకం. నేటి యువతరానికి ఆమె త్యాగాలు మార్గదర్శకంగా నిలవాలని పేర్కొన్నారు.

### నేటి తరానికి ఆదర్శం : ఎమ్మెల్యే దొంతి

అక్షర దర్బార్, నర్సంపేట/నెక్కొండ : తెలంగాణ సాయుధ పోరాటంలో అగ్రభాగంలో నిలిచిన ధైర్యవంతురాలు చాకలి ఐలమ్మ జీవితం నేటి తరానికి ఆదర్శమని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. శుక్రవారం వీరనారి చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని నెక్కొండ మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆవిష్కరించి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

# శభాష్.. సఫాయి కార్మికులు!

- బతుకమ్మ కోసం కార్మికుల కృషి ప్రశంసనీయం

అక్షర దర్బార్, పరకాల: తెలంగాణ ఆత్మగా భావించే బతుకమ్మ ఉత్సవాలు సమీపిస్తున్న తరుణంలో, మహిళలు దామెర చెరువులో బతుకమ్మలు వేసేందుకు ఎదుర్కొంటున్న కష్టాలను గమనించిన మున్సిపాలిటీ అధికారులు, సమస్య పరిష్కారానికి పూనుకున్నారు. చెరువులో నిండిన గుర్రపు డెక్క (జల పత్రి)ను సఫాయి కార్మికులు గత నాలుగు రోజులుగా చెరువులో మునిగి శ్రమిస్తూ పూర్తిగా తొలగించారు. వీరి నిర్విరామ కృషితో ప్రస్తుతం చెరువు శుభ్రంగా మారి, బతుకమ్మ వేడుకలకు సజావుగా మారింది. పట్టణ ప్రజలు ఈ కార్మికుల సేవలను గమనించి, వారిపై కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ఈ బతుకమ్మ పండుగకి మా ఆడబిడ్డలు ప్రశాంతంగా వేడుకలు జరుపుకోవడానికి వీరి కష్టమే కారణం" అంటూ స్థానిక మహిళలు ప్రశంసిస్తున్నారు.



### కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షులుగా

# మహానామ గోవిందు



అక్షర దర్బార్, పరకాల: కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షులుగా హనుమకొండ నగరానికి చెందిన మహానామ గోవిందును నియమిస్తున్నట్లు హనుమకొండ జిల్లా సేవాదళ్ అధ్యక్షులు బొచ్చు చందర్ తెలిపారు. ఈ నియామక పత్రాన్ని జిల్లా అధ్యక్షులు బొచ్చు చందర్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా మహానామ గోవిందు మాట్లాడుతూ తన నియమకానికి సహకరించిన కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కాంగ్రెస్ సేవాదళ్ ఉమ్మడి జిల్లాల కార్యదర్శి సుంకరి శ్రీనివాస్ రెడ్డి, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు బొచ్చు చందర్, రాష్ట్ర పీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ కో కన్వీనర్ దళిత రత్న నత్తి కోర్నెల్, రాష్ట్ర కార్యదర్శి దబ్బేడ రమేష్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.


# రౌతు రమేష్ కు ఘన సన్మానం



అక్షరదర్బార్, హనుమకొండ: ఇటీవల విద్యుత్ ఉద్యోగిగా పదవీ విరమణ చేసిన దళిత బహుజన ఫ్రంట్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, ఎస్సీ, ఎస్టీ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యుడు రౌతు రమేష్‌కుమార్‌ను ఉదయం మిత్రమండలి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐజేయూ జాతీయ నేత, ఉదయం మిత్రమండలి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు దాసరి కృష్ణారెడ్డి, కార్యదర్శి, సీనియర్ జర్నలిస్టు కన్నా పరశురాములు, ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు తదితర పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గతంలో ఉదయం దినపత్రికలో విలేకరి రౌతు రమేష్‌కుమార్ ఎన్నో స్ఫూర్తిదాయకమైన వార్తలు రాసి ప్రజల్లో మంచి గుర్తింపు పొందారని, నిరంతరం ప్రజా సమస్యలపై ఆయన కలం పోరాడిందని కొనియాడారు. ఓ వైపు ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తూనే మరోవైపు దళిత బహుజనల సంక్షేమం, హక్కుల కోసం నిరంతరం పోరాడారని అన్నారు. పదవీ విరమణ తర్వాత కూడా రౌతు రమేష్‌కుమార్ ప్రజల్లో ఉండాలని వారు కోరారు.







# అంధకారంలో బతుకమ్మ..!

- కాటారం మండలంలో వెలగని వీధి దీపాలు
- చీకట్లోనే బతుకమ్మ ఆడుతున్న వైనం
- నిధుల్లేవంటున్న కార్యదర్శులు
- వీధి దీపాలు ఏర్పాటు చేయాలని మహిళల వేడుకోలు

అక్షరదర్బార్, కాటారం: బతుకమ్మ పండగ వచ్చిందంటే చాలు మహిళలు ఏ ప్రాంతంలో ఉన్న తమ సొంత ఊళ్ళకి చేరి బతుకమ్మలు ఆడేందుకు ఉత్సాహపడుతారు. అలాంటి తెలంగాణ ఆడపడుచులంంతా జరుపుకునే బతుకమ్మ కాస్తా అంధకారంలో మగ్గిపోతుంది. ఈ ఊరు, వాడ ఏకమై జరుపుకునే ప్రతిష్టాత్మక పూల పండుగకు వీధి దీపాలు ప్రస్తుతం అడ్డంకిగా మారాయి. మహిళలంతా ఒక్కచోట చేరి సరదాగా బతుకమ్మ ఆడుదామంటే వీధి దీపాలు లేక ఆడలేని పరిస్థితులు ఏర్పడ్డాయంటూ మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తెలంగాణ ఆత్మగౌరవమైనా బతుకమ్మ పండుగను ఇలా అంధకారంలో జరుపుకోవడం దారుణమని కనీసం దాతలెవరైనా స్పందించి వీధి లైట్లు ఏర్పాటు చేసైనా మా గౌరవాన్ని కాపాడాలంటూ ఆడపడుచులు వేడుకుంటున్నారు. కాగా కాటారం మండలంలో 24 గ్రామ పంచాయతీలు ఉండగా అంతటా ఇవే పరిస్థితులు నెలకొన్నాయి. ఆయా గ్రామాల్లోని ఆయా కాలనీల మహిళలు చీకట్లో బతుకమ్మలు ఆడలేక నిరాశ నిస్పృహాలో మిన్నకుండిపోతున్నారు. ఓ వైపు ప్రభుత్వం నుండి ఎలాంటి నిధులు రాక సొంత జేబు ఖర్చులతో గత 18 నెలలుగా గ్రామాలను నెట్టుకొస్తున్నట్లుగా పంచాయతీ కార్యదర్శులు తమ గోడును వెళ్ళబోసుకుంటున్నారు. బతుకమ్మ పండగల్లో వీధి దీపాలకు సైతం తమ జేబులు గుల్ల చేసుకునేందుకు సిద్ధంగా లేమని ప్రభుత్వమే ఆ దిశగా చర్యలు తీసుకోవాలని సంబంధిత ఉన్నతాధికారుల ఎదుట కార్యదర్శులు వేదన పడుతున్నట్లుగా సమాచారం. ఏది ఏమైనా సంబంధిత అధికారులు స్పందించి వీధి లైట్లను ఏర్పాటు చేయాలని మహిళలు కోరుతున్నారు.

## మంత్రి ఇలాకలో లైట్లు లేకపోవడం సిగ్గు చేటు



తెలంగాణ ఐటీ శాఖ మంత్రి సొంత మండలమైన కాటారం మండలంలో వీధి లైట్లు వెలగకపోవడం సిగ్గుచేటని బీఆర్ఎస్ పార్టీ మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు రామిల్ల రాజు ఓ ప్రకటన ద్వారా విమర్శించారు. దసరా పండగ సమీపిస్తున్నదని ప్రజలకు వీధిలైట్లు ఏర్పాటు చేయడానికి నిధులు లేవుకానీ ధన్వాడలో ఆయన గారి ఇంటి ముందు మాత్రం సోలార్ విద్యుత్ లైట్లను అమర్చుకోవడానికి మంత్రి వద్ద ప్రభుత్వ నిధులు ఉన్నాయా అని రాజు ప్రశ్నించారు. గ్రామపంచాయతీ అధికారులను వీధిలైట్లను అమర్చాలని ఎన్నిసార్లు చెప్పినా మా వద్ద పంచాయతీ నిధులు లేవని జిల్లా అధికారులు నిధులు విడుదల చేస్తేనే వీధిలైట్లు అమర్చగలమని చెబుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఐటీ మినిస్టర్ శ్రీధర్ బాబు కనీసం తన సొంత మండలంలోనైనా వీధి దీపాలు ఏర్పాటు చేసి ప్రజలపై ఉన్న తన చిత్తశుద్ధితో నిరూపించుకోవాలని రాజు హితవు పలికారు.

బీఆర్ఎస్ పార్టీ మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు రామిల్ల రాజు

# రూ.3.63 కోట్ల విలువైన గంజాయి దహనం

అక్షరదర్బార్, హనుమకొండ: హైదరాబాద్‌లోని తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ డైరెక్టర్ ఆదేశాల మేరకు డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 18 కేసుల్లో పోలీసులు స్వాధీనం చేసుకున్న సుమారు రూ.3.63 కోట్ల విలువ గల 726 కిలోల గంజాయిని శుక్రవారం హనుమకొండ జిల్లా అమ్మవారిపేటలోని కాకతీయ మెడిక్లీన్ సర్వీసెస్ వద్ద దహనం (ఇన్సినరేషన్ పద్ధతి) చేశారు. ఈ కార్యక్రమంలో డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఛైర్మన్, ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ సంక్వార్, అదనపు డీసీపీ (అడ్మిన్) ఎన్ రవి, సీసీఆర్బీ ఏసీపీ పి డేవిడ్ రాజు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.



# టేకుమట్లలో ఎన్నికల సిబ్బందికి శిక్షణ

అక్షర దర్బార్ ,టేకుమట్ల: స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ మరియు గ్రామపంచాయతీ ఎన్నికల బాధ్యతల కోసం నియమితులైన ప్రిసైడింగ్ అధికారులు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు ఈరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం రైతు వేదిక, ఆశిరెడ్డిపల్లి సమావేశ మందిరంలో జరిగింది.శిక్షణా సమావేశంలో తహసిల్దార్ విజయలక్ష్మి, మండల పంచాయతీ అధికారి జి. సురేష్, మాస్టర్ ట్రైనర్ హరి ప్రసాద్ ఎన్నికల నిర్వహణపై కీలక సూచనలు అందించారు. ఎన్నికల ప్రక్రియలో నిబంధనలు, ఓటింగ్ విధానం, ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల వినియోగం, పోలింగ్ కేంద్రాల్లో అధికారులు పాటించాల్సిన జాగ్రత్తలు వంటి అంశాలపై విశదీకరించారు.

# కన్న కొడుకులనే కడతేర్చిన తల్లి

- హత్యల కేసును ఛేదించిన పోలీసులు
- వివరాలను వెల్లడించిన సీఐ సర్వయ్య

అక్షర దర్బార్, కేసముద్రం : మాతృత్వాని పంచాల్సిన ఆ తల్లి తనలోని రాక్షసత్వాన్ని ప్రదర్శించింది. గోరుముద్దలు తినిపించిన చేతులతోనే దారుణానికి ఒడిగట్టింది. కని పెంచిన పేగు బంధాన్ని మరచి మృత్యువును కాల రాసింది. కన్నబిడ్డలను కర్కషంగా చంపి గుర్తుతెలియని వ్యక్తులు చేసినట్లుగా అందరినీ నమ్మించింది. ఈ దారుణం కేసముద్రం మండలం నారాయణపురం గ్రామంలో చోటుచేసుకుంది. మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య, కేసముద్రం ఎస్సై మురళీధర్ రాజ్ వారి సిబ్బంది సహకారంతో ఈ హత్యల మిస్టరీని ఛేదించారు. ఈ సందర్భంగా శుక్రవారం నాడు విలేకరుల సమావేశంలో ఘటన వివరాలను సిఐ వెల్లడించారు. కేసముద్రం మండలం నారాయణపురం గ్రామానికి చెందిన పందుల శిరీష (25) తన భర్త అయిన ఉపేందర్ కు అక్రమ సంబంధం ఉందని అనుమానం కలిగి ఉండేదని తెలిపారు. తన ముగ్గురు పిల్లలను తన వద్దకు రాకుండా అత్తమామల వద్దనే భర్త ఉపేందర్ ఉంచేవాడని దీంతో తను ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకుందని తెలిపారు. తను చనిపోతే తన పిల్లలు ముగ్గురు ఆగమవుతారని, ముందుగా వారిని చంపి తర్వాత తను చనిపోదామని అనుకుందని చెప్పారు. పథకం ప్రకారం మూడవ కుమారుడు నిహాల్ (2) ను జనవరిలో నీటి సంపులో పడేసి చంపిందని తెలిపారు. తరువాత పెద్ద కుమారుడైన మనీష్ కుమార్(5) ను బుధవారం రోజు నైలాన్ దారంతో మెడకు చుట్టి హత్య చేసిందని చెప్పారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసిన ఎస్సై మురళీధర్ రాజ్ దర్యాప్తు చేయగా శిరీష హత్య చేసినట్లు గా నేరాన్ని అంగీకరించిందని తెలిపారు. శిరీషను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని ఈ సందర్భంగా సిఐ సర్వయ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ మురళీధర్ రాజ్, వారి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..






# మీ గొంతుక!
# మీ నమ్మకం!

## అక్షర దర్బార్

ప్రతి అక్షరం.. ప్రజా సంక్షేమం!

## ఎందుకు అక్షర దర్బార్?

- **నిజమైన వార్తలు** : నిష్పక్షపాతంగా, పారదర్శకంగా వార్తలను అందిస్తాం.
- **మీ సమస్యల పరిష్కారం** : స్థానిక సమస్యల నుండి ప్రభుత్వ పథకాల అమలు వరకు, మీ ప్రతి సమస్యను వెలుగులోకి తెస్తాం.
- **సమాజహితమే లక్ష్యం** : ప్రజల గొంతుకగా మారి, సామాజిక బాధ్యతతో పనిచేస్తాం.
- **ఈ-పేపర్ అందుబాటులో** : ఎక్కడ ఉన్నా, ఎప్పుడైనా మీ వార్తలను చదవండి.

డిజిటల్ విప్లవంలో భాగంకండి!

"అక్షర దర్బార్" ఈ-పేపర్ కోసం QR కోడ్‌ను స్కాన్ చేయండి.
వేగంగా, సులభంగా వార్తలను పొందండి.

**ప్రతిరోజూ మీ ఇంటికి, మీ మనసుకి చేరువగా "అక్షర దర్బార్"!**

# మీ నమ్మకమే మా బలం!

Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, Padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State.
Editor : VEMULA RAJESHWAR RAO, Email : akshardarbarnews@gmail.com, Office No:7680992278 *RNI N0.TELTEL/2022/81915